


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 318 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 28-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్): తెలంగాణలో పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా ఆధునిక నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆధునిక ధాన్య సైలోలను నిర్మించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో ధాన్యం నిల్వ అవసరాలను తీర్చేందుకు సంప్రదాయ గోదాములపై మాత్రమే ఆధారపడటం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే సైలోల ద్వారా అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

### రబీలో 90 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సన్నద్ధత

రానున్న రబీ సీజన్‌లో రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. దీనికి అనుగుణంగా ముందస్తు నిల్వ ఏర్పాట్లు

3లో

## అందరినీ క్షేమంగా తేవడమే మన ప్రాధాన్యం

**- కేంద్రం, ఎంబసీలతో టచ్‌లో ఉండండి: బాబు**



అమరావతి, ఆగస్టు 27 (వన్‌నేషన్): నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ వాసుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. మానస సరోవర్ యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలని గురువారం అధికారులను ఆదేశించారు. ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో, భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. రహదారి, విమాన మార్గాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తాజా వివరాలను ఎప్పటికప్పుడు తనకు 41 మంది చిక్కుకున్నారు..

మానస సరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకుపోయిన ఏపీ యాత్రికుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రానికి చెందిన 41 మంది నేపాల్ వరదల్లో చిక్కుకున్నట్లు ఇప్పటివరకు గుర్తించామని.. వీరిలో 34 మంది సురక్షితంగా ఉన్నారని, మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరించాల్సి ఉండడంతో ప్రస్తుతం కొందరు అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు. కర్నూలు–ఆదోని ప్రాంతానికి చెందిన నలుగురు టిబెట్‌లో సురక్షితంగా ఉన్నారని, వారితో మాట్లాడామని చెప్పారు. తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు కాట్‌మాండూలో సురక్షితంగా ఉన్నారని, వారిని కూడా ఆర్టీజీఎస్ నుంచి సంప్రదించామని తెలిపారు. చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఏడుగురు గల్లంతయ్యారని.. వారి ఫోన్లు అందుబాటులో లేవని చెప్పారు. సమాచారాన్ని బాధితుల కుటుంబాలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని చెప్పారు.




**- ఈశా ఫౌండేషన్ బృందం ఆచూకీ తెలియకపోవడంపై జగ్గీ వాసుదేవ్ కన్నీళ్లు - త్రిశూలి ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులు కూడా..**

న్యూఢిల్లీ, ఆగస్టు 27 (వన్‌నేషన్): నేపాల్ జల విలయంతో వందలాది మంది భారతీయులు చిక్కుకుపోయారు. వరదల్లో 300 మందికిపైగా గల్లంతయ్యారు. వరదల కారణంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో.. ఎక్కడెక్కడ ఎంత మంది చిక్కుకున్నారు, వరదల్లో గల్లంతైనవారు ఎంత మంది అన్న వివరాలపై పూర్తి స్పష్టత రావడం లేదు. గురువారం సాయంత్రం వరకు అందిన గణాంకాల మేరకు 300 మందికిపైగా భారతీయులు గల్లంతయ్యారని, ఇంకా వందలాది మంది చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అందులో భారత్ నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లిన పర్యాటకులతోపాటు, అక్కడి త్రిశూలి జలవిద్యుత్ కేంద్రం పనిచేస్తున్న 73 మంది భారతీయ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. ఇటు నేపాల్‌లో, అటు టిబెట్‌లో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు నేపాల్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో 200 మందికిపైగా భారతీయులు చిక్కుకుపోయారని.. వారు తిరిగి రావాల్సిన మార్గం వరదల్లో దెబ్బతినడంతో వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం నేపాల్‌కు అన్నిరకాల సహాయం అందిస్తున్నామని, ఇప్పటికే రెండు విమానాల్లో సహాయక సామగ్రిని పంపామని వెల్లడించారు. ఆ దేశ పర్యటనకు వెళ్లారు, ఎక్కడెక్కడ ఉన్నారు, వరదల సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఎంత మంది ఉన్నారనే వివరాలపై రాష్ట్రాలు వివరాలు సేకరిస్తున్నాయి. అందుకోసం

3లో




**- ఎన్డీయే కూటమికి 326 సీట్లు.. అందులో బీజేపీకి 261 సీట్లు - ఇండీ కూటమికి 185 సీట్లు.. - అందులో కాంగ్రెస్‌కు 106 - ఉత్తరప్రదేశ్‌లో ఎన్డీయేకి 38.. ఇండియా కూటమికి 41 సీట్లు - ప్రధానిగా మోదీకి 48.7 శాతం.. రాహుల్‌కు 27.1శాతం మంది జై - 9.2శాతం మద్దతుతో 3వ స్థానంలో విజయ్ - ఇండియాటుడే-సీవోటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో వెల్లడి**

న్యూఢిల్లీ, ఆగస్టు 27 (వన్‌నేషన్): ఇప్పటికిప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే మళ్లీ ఎన్డీయే కూటమే గెలిచి అధికారంలోకి వస్తుందని.. ఆ కూటమికి 326 సీట్లు.. అందులో 261 సీట్లు బీజేపీకి వస్తాయని 'ఇండియాటుడే–సీవోటర్' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో వెల్లడైంది. అదే సమయంలో.. ఇండి కూటమికి మరోసారి ఓటమి తప్పదని, ఆ కూటమికి 185 సీట్లే వస్తాయని.. అందులో కాంగ్రెస్‌కు 106సీట్లు వస్తాయని వెల్లడైంది. ప్రధానిగా మోదీకి 58శాతం మంది ఆమోదం ఉందని తేలింది. సర్వేలో పాల్గొన్నవారిలో 48.7శాతం మంది ప్రధానిగా మోదీకి జైకొట్టగా, 27.1శాతం మంది రాహుల్‌కు ఓటేశారు. అనూహ్యం.. మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటివారిని దాటేసి 9.2శాతం మంది మద్దతుతో ప్రధాని రేసులో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నిలవడం విశేషం. చూడ్డానికి బీజేపీకి, ఎన్డీయే కూటమికి ఎక్కువ

4లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.



9948222240

# గోసేవే ధర్మం.. గోసంరక్షణే మానవత్వం

**- ప్రతి గోవులో ముక్కోటి దేవతల కొలువు.. - గోవు సుఖంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది - మనోహరాబాద్‌లో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం**



మనోహరాబాద్ / తూప్రాన్, ఆగస్టు 27 (వన్‌నేషన్): "మన ధర్మానికి, మానవత్వానికి నిదర్శనం గోవులను కాపాడటం.. వాటిని రక్షించడం.. గోసేవ చేయడం" అని జిల్లా పశు వైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య అన్నారు. గోసంరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఉదయం మనోహరాబాద్‌లోని శ్రీవాసు గోదాముము గోశాలలో తూప్రాన్, చేగుంట లయన్స్ క్లబ్‌ల ట్వినింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి డాక్టర్ ఎస్. వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు, లేగదూడలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ.. గోవులను ఎలా సంరక్షించాలి, వాటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. గోశాలలను ఏర్పాటు చేసి మూగజీవాలకు ఆశ్రయం కల్పిస్తున్న శ్రీవాసు గోదాముము నిర్వాహకులను ఆయన అభినందించారు. గో సంరక్షణకు వారు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

గోశాల ఏర్పాటు పూర్వజన్మ సుకృతం అని తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ మాట్లాడుతూ గోశాలలను ఏర్పాటు చేసి అనాథగా ఉన్న గోవులకు ఆశ్రయం కల్పించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత పవిత్రమైన స్థానం ఉందని, ప్రతి గోవులో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారనే విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోందని తెలిపారు.

"గావో విశ్వస్య మాతరః" గోవు విశ్వానికి తల్లి వంటిదని పేర్కొంటూ, గోవు సుఖంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందనే భావన మన సంస్కృతిలో అంతర్లీనంగా ఉందన్నారు. గోసేవ విశిష్టతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని లయన్ డాక్టర్ సిఆర్ జానకిరామ్ అన్నారు. "గోవును రక్షిద్దాం -- దేశాన్ని కాపాడుకుందాం" అనే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాలని అన్నారు. గోశాల నిర్వాహకులకు ఉచిత మందుల పంపిణీ. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులకు ఉచితంగా పశువైద్య మందులను పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఫర్ వెటర్నరీ లయన్ డాక్టర్ డి. లింగమూర్తి సహకారంతో మందులను అందజేశారు. గోశాలలోని గోవులు, లేగదూడలకు పశువైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు.

### లయన్స్ సేవా కార్యక్రమాలకు మరో మైలురాయి

లయన్స్ క్లబ్‌లు సమాజ సేవతో పాటు మూగజీవాల సంరక్షణకు కూడా ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గోసేవ, పశు సంరక్షణ, ఉచిత వైద్య సేవలను కలిపి నిర్వహించిన ఈ కార్యక్రమం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. గోమాతను కాపాడటం అంటే కేవలం ఒక మూగజీవిని కాపాడటం కాదు.. మన సంస్కృతిని, మన సంప్రదాయాలను, మన మానవత్వాన్ని కాపాడటమేననే సందేశాన్ని ఈ ఉచిత పశు వైద్య శిబిరం చాటిచెప్పింది. ఈ కార్య క్రమంలో లయన్ బండారు రామ్ ఫణీధర్ రావు, రీజియన్ చైర్మన్ లయన్ జిల్లా రమేష్, జోన్ చైర్మన్ గార్లాస్ మనోహర్, జిల్లా అదనపు పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్, సూపరింటెండెంట్ యాదయ్య, తూప్రాన్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు రజనక్ రామచంద్రం, నాగరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీవాసు గోదాముము ట్రస్ట్ నిర్వాహకులు నిర్మల్, అవినాష్ బండారి, మహావీర్, పశుసంవర్ధక శాఖ వి.ఎల్.ఓ రవి, ఎల్.ఎస్.ఏలు రాజిరెడ్డి, రమేష్, వి.ఏలు ప్రభుదాస్, మల్లేష్, ఓ.ఎస్‌లు చిరంజీవి, రామకృష్ణ, గోపాలమిత్రలు రామస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్): హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుతూ, నవజీవన్ రెడ్డి గారు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన చేపట్టిన సామాజిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఓనం పండుగ వేడుకలు





హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్): ఆర్మీ క్యాంప్‌లో ఓనం పండుగ వేడుకలను ఆర్మీ కుటుంబాల ఆధ్వర్యంలో బుధవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు ఉత్తర భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఆర్మీ కుటుంబాలు ఈ వేడుకల్లో ఆప్యాయంగా పాల్గొని 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారతీయ సంస్కృతి స్ఫూర్తిని చాటిచెప్పాయని ఆర్మీ అధికారి, 'మై గిఫ్ట్' రథసారథి, ప్రముఖ కవి డా. పెరుక రాజు తెలిపారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసిన 'ఓనం సద్య' ప్రత్యేక విందులో 27 రకాల రుచికరమైన వంటకాలను ఆర్మీ అధికారులు, జవాన్లు, వారి కుటుంబ సభ్యులు ఆప్యాయ వాతావరణంలో కలిసి ఆస్వాదించారు. వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన కుటుంబాలు ఒకే వేదికపై పండుగ ఆనందాన్ని పంచుకోవడం ప్రత్యేకతగా నిలిచింది.

వేడుకల్లో ప్రముఖ కవి, ఆర్మీ అధికారి, బహుభాషావేత్త డా. పెరుక రాజుతో పాటు ఆర్మీ అధికారులు, జవాన్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దేశంలోని విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఒకే కుటుంబంలా పండుగను జరుపుకోవడం ద్వారా జాతీయ సమైక్యత, సోదరభావం, భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని చాటిచెప్పారు.

ప్రేమ, ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఓనం వేడుకలు ఆర్మీ కుటుంబాల మధ్య ఆత్మీయతను మరింత బలోపేతం చేయడంతో పాటు దేశ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయని డా. పెరుక రాజు పేర్కొన్నారు.

**ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏకైక గేటెడ్ కమ్యూనిటీ, అత్యంత ఎత్తైన ప్రాజెక్ట్ అయిన**

# ఏఎస్‌బిఎల్ లెగసీని ప్రారంభించిన ఏఎస్‌బిఎల్




హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్): సెంట్రల్ హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ తమ కొత్త నివాస ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. సాంప్రదాయకంగా చూస్తే ఈ ప్రాంతంలో చాలా నివాస నిర్మాణాలు విడివిడి భవనాల రూపంలోనే ఉన్నప్పటికీ మొట్టమొదటి సారిగా ఈ ప్రాంతానికి ఏఎస్‌బిఎల్ ఈ ప్రాజెక్ట్‌తో ఒక గేటెడ్ కమ్యూనిటీని తీసుకువస్తోంది. నగర నడిబొడ్డున నివసిస్తూనే తమ జీవనశైలిని ఉన్నతీకరించు కోవాలనుకునే వారి కోసం ఏఎస్‌బిఎల్ లెగసీని రూపొందించారు. సెంట్రల్ హైదరాబాద్‌ను చక్కగా అనుసంధానించే ప్రదేశాలు, రవాణా, సామాజిక మౌలిక సదుపాయాలకు నివాసితులను దగ్గరగా ఉంచుతూనే, నగరంలోని ఈ ప్రాంతానికి గేటెడ్ కమ్యూనిటీ అనుభవాన్ని తీసుకురావడమే ఏఎస్‌బిఎల్ లెగసీ లక్ష్యం.

సుమారు 7.97 ఎకరాలలో విస్తరించి ఉన్న ఏఎస్‌బిఎల్ లెగసీ, జి o50 అంతస్తుల వరకు ఉండే మూడు టవర్లను కలిగి ఉంటుంది, ఈ ప్రాజెక్ట్ రూ. 1.99 కోట్ల ప్రారంభ ధరతో 3 మరియు 4 బి హెచ్ కె గృహాలను అందిస్తుంది, ఇందులో 73.25% స్థలాన్ని ఖాళీ స్థలంగా కేటాయించారు. ఇందులో 74,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్ మరియు సుమారు 1.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 50కి పైగా సౌకర్యాలు కూడా ఉంటాయి. లెగసీ, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ మెట్రో స్టేషన్ నుండి కేవలం రెండు నిమిషాల దూరంలో, కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి సుమారు ఎనిమిది నిమిషాల దూరంలో మరియు ఎంజీబీఎస్ నుండి సుమారు 15 నిమిషాల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో వాహన రహిత పోడియం, రెండంతస్తుల ఎత్తు గల లాబీ, రెండు మీటర్ల వెడల్పు గల కారిడార్లు, ఫోయర్ ప్రవేశాలు మరియు ప్రతి అంతస్తులో ప్రతి యూనిట్‌కు ఒక లిఫ్ట్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. "హైదరాబాద్ వాస్తవానికి ఎలా అభివృద్ధి చెందిందో మీరు గమనిస్తే, దాని వేగవంతమైన అభివృద్ధి దశ చాలావరకు పశ్చిమ దిశలో జరిగింది. ఎందుకంటే అక్కడే ఎక్కువ శాతం భూములు అందుబాటులో ఉన్నాయి. ఒక ప్రాంతంలో అభివృద్ధి మొదలైనప్పుడు, అది తక్షణమే దానికి తగిన డిమాండ్‌ను సృష్టిస్తుంది. మరోవైపు, సెంట్రల్ హైదరాబాద్‌లో డిమాండ్‌కు ఎప్పుడూ కొరత లేదు. సరైన గేటెడ్ కమ్యూనిటీని నిర్మించడానికి సరిపడా పెద్ద ప్రాంతాలు లేకపోవడమే ఈ కొరతకు కారణం. ఈనాడు నగర కేంద్రంలో నాణ్యమైన గృహాల కొరత ఉండటానికి అసలు కారణం ఇదే, డిమాండ్ లేకపోవడం మాత్రం కాదు. ఒక మైక్రోమార్కెట్‌గా, సెంట్రల్ హైదరాబాద్‌లో గణనీయమైన రీతిలో ఇంకా వినియోగించుకోని సామర్థ్యం ఉంది. మనం ఏమి నిర్మించగలమో, నివాసితులు దానిని వాస్తవంగా ఎలా ఉపయోగించుకుంటారో అనే రెండింటిలో ఇది ప్రభావితం చేస్తుంది" అని ఏఎస్‌బిఎల్ సీఈఓ & వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు అన్నారు. 2017లో స్థాపించబడిన ఈ సంస్థ, నగరం అంతటా అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిఅందించింది లేదా ప్రారంభించింది. దీని ఇటీవలి ప్రాజెక్టులకు కొనుగోలు దారుల నుండి అపూర్వ మైన స్పందన లభించింది. ఏఎస్‌బిఎల్ బ్రాడ్‌వే ప్రారంభ రోజు అమ్మకాలు మరియు ఆసక్తి వ్యక్తీకరణల (EOI) ద్వారా రూ. 1,000 కోట్లకు పైగా నమోదు చేయగా, ఏఎస్‌బిఎల్ ల్యాండ్‌మార్క్ ప్రారంభ రోజున రూ..500 కోట్లకు పైగా నమోదు చేసింది. ఏఎస్‌బిఎల్ హైదరాబాద్ అంతటా తమ కార్యకలాపాలను విస్తరిస్తూనే ఉంది. గత సంవత్సరం ఈ సంస్థ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీగా కూడా గుర్తింపు పొందింది. ఏఎస్‌బిఎల్ లెగసీతో, ఈ సంస్థ సెంట్రల్ హైదరాబాద్‌లోకి అడుగుపెట్టింది. నగరంలోని అత్యంత స్థిరమైన ప్రాంతాలలో ఒకటైన ఈ సెంట్రల్ హైదరాబాద్‌కు తన గేటెడ్ కమ్యూనిటీ నమూనాని తీసుకువచ్చింది.

# సనత్‌నగర్‌లో విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ నూతన శాఖ ప్రారంభం

**- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,చేతుల మీదగా ప్రారంభం -డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో అత్యాధునిక దంత వైద్య సేవలకు కొత్త చిరునామా**



**హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్):** దంత వైద్య రంగంలో నాణ్యమైన సేవలను అందిస్తూ 2009 నుంచి ప్రజలకు విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో నూతన శాఖను ప్రారంభించారు. ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలోని ఫెయిర్‌మౌంట్ ఫార్చ్యూన్ వన్ మాల్‌లోని యూనిట్ నంబర్ 20, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ కొత్త కేంద్రం అందుబాటులోకి వచ్చింది.నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు జరిగిన గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు ముటా జైసింహ, సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ విజయలక్ష్మి తదితరులు హాజరై నూతన శాఖకు శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో విస్తృత సేవలు ప్రజలకు ఆధునిక దంత వైద్యాన్ని మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ సేవలను విస్తరిస్తున్నారు. చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో అందిస్తున్న సేవలకు కొనసాగింపుగా సనత్‌నగర్‌లో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ హైదరాబాద్ ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. దంత ఇంప్లాంట్లు, డెంటల్ క్రౌన్స్‌తో పాటు వివిధ ఆధునిక దంత చికిత్సలను నాణ్యతకుప్రాధాన్యతనిస్తూ అందించేందుకు ఈ కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. ప్రతి రోగికి అవసరమైన చికిత్సను సమగ్రంగా పరిశీలించి, వారి దంత ఆరోగ్యానికి అనుగుణంగా వైద్య సలహాలు అందించడం కేంద్రం ప్రత్యేకతగా నిలుస్తోంది.దంత సౌందర్యంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం

దంతాలు కేవలం చిరునవ్వుకు మాత్రమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి ఎంతో కీలకమని డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల పేర్కొంటున్నారు. దెబ్బతిన్న, బలహీనమైన దంతాలకు సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా వాటిపనితీరునుపునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. డెంటల్ క్రౌన్స్ దంతాల రూపాన్ని మెరుగుపరచడంతో పాటు దెబ్బతిన్న దంతాలకు రక్షణ, బలం, మద్దతును అందించడంలోఉపయోగపడతాయని ఆమె వివరించారు. ఆధునికసాంకేతికతనువినియోగిస్తూ దంత సౌందర్యం, దంత ఆరోగ్యం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడం విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆదరణే తమ బలం. 2009 నుంచి ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా లభించిన విశ్వాసమే కొత్త శాఖ ఏర్పాటుకు ప్రధాన ప్రేరణగా నిలిచిందని డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల తెలిపారు. సనత్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన దంతవైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడమే తమ ఉద్దేశమన్నారు. నూతన శాఖ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులు, వైద్య రంగ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ప్రజలకు డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరి చిరునవ్వు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండేలా సేవలందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.సనత్‌నగర్‌లో కొత్త చిరునామా విజయ్ డెంటల్ -- ఇంప్లాంట్ సెంటర్2009 నుంచి నాణ్యమైన దంత వైద్య సేవలకు విశ్వసనీయ చిరునామాసనత్‌నగర్ శాఖ: ఫెయిర్‌మౌంట్ ఫార్చ్యూన్ వన్ మాల్, యూనిట్ నం. 20, గ్రౌండ్ ఫ్లోర్, ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలో డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఫోన్: 9553999616.

# ధాన్యం నిల్వకు తెలంగాణ సర్కార్ భారీ ప్లాన్

(1వ పేజీ తరువాయి)

చేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాల కోసం సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

## ఆధునిక సాంకేతికతతో సైలోలు

కొత్తగా ఏర్పాటు చేయనున్న సైలోల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ కోసం ఆటోమేటెడ్ హ్యాండ్లింగ్ వ్యవస్థలు, యాంత్రిక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. నిల్వ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో ధాన్యంలో తేమ, పురుగులు, ఇతర కారణాల వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

# 300 మందికిపైగా భారతీయుల గల్లంతు

(1వ పేజీ తరువాయి)

ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అందిన వివరాలను ప్రకటిస్తున్నాయి. తమిళనాడు నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారిలో 20 మంది సురక్షితంగా ఉన్నారని, మరో బృందంలోని 37 మంది, చెన్నై నుంచి ఇంకో బృందంలో వెళ్లిన 49 మంది ఆచూకీ తెలియడం లేదని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ఇక మహారాష్ట్ర నుంచి 57 మందితో కూడిన ఒక బృందం, మరో 25 మంది వరకు విడివిడిగా మానస సరోవర్ యాత్రకు వెళ్లారని, వారి ఆచూకీ ఇంకా లభించలేదని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తమ రాష్ట్రానికి చెందిన 53 మంది నేపాల్‌లో చిక్కుకుపోయారని కేరళ ప్రకటించింది. ఇక పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది బృందం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మరో 61 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ తెలిపింది.

# విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి

## ఫేక్ ఎజలు, బోగస్ అటెండెన్స్, ఆహార నాణ్యత, అనుమతులపై నిగ్గు తేల్చాలి: ఎస్ఎఫ్ఐ



**ఎమ్మిగనూరు ఆగస్టు 27 (వన్ నేషన్ ప్రతినిధి):** విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్‌పై వస్తున్న పలు ఆరోపణలపై జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) జిల్లా ఉపాధ్యక్షులు రాము,(AISA) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున, (DYFI) పట్టణ కన్వీనర్ విజయ్ డిమాండ్ చేశారు. గ్రామీణ, పేద, బడుగు--బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి అందించేందుకు ఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలు పూర్తిగా పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో గత కొన్ని సంవత్సరాల ప్రవేశాలపై అనుమానాలు ఉంటే వాటిని అధికారిక రికార్డుల ఆధారంగా నిగ్గు తేల్చాలని కోరారు. ప్రవేశం పొందిన విద్యార్థుల ఎజలు, అడ్మిషన్ రిజిస్టర్లు, అటెండెన్స్ రిజిస్టర్లు, ఖణ×ాజుం వివరాలు, బోనఫైడ్, స్టడీ సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పాఠశాలల్లో చదువుతున్నట్లు రికార్డుల్లో చూపిస్తూ నవోదయ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హాజరు నమోదవుతున్న విద్యార్థులు వాస్తవంగా ఎక్కడ ఉంటున్నారో అధికారులు నిర్ధారించాలని కోరారు. పాఠశాల హాజరు రికార్డులను కోచింగ్ సెంటర్, హాస్టల్ వివరాలతో సరిపోల్చి పరిశీలించాలని సూచించారు. ఒకే విద్యార్థి వేర్వేరు ప్రాంతాలు లేదా పాఠశాలల వివరాలతో దరఖాస్తు చేశాడా అనే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. ఫేక్ లేదా అనుమానాస్పద ఎజలు ఉన్నట్లు తేలితే వాటి మూలాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాజా భాష గారు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై కూడా శాఖాపరమైన విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ప్రైవేట్ కోచింగ్ నిర్వహించేందుకు నిబంధనల ప్రకారం అనుమతి ఉందా లేదా అధికారులు స్పష్టం చేయాలని అన్నారు. కోచింగ్ నిర్వహణ, ఫీజుల వసూళ్లు, విద్యార్థుల చేరికలు తదితర అంశాల్లో ఆయన పాత్రను రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని కోరారు. కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో నవోదయలో ఎంపిక అవుతున్నారనే ప్రచారం నేపథ్యంలో గత సంవత్సరాల ఎంపిక వివరాలను కూడా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు, ఇన్విజిలేటర్ల నియామకాలు, ఎంపికైన విద్యార్థుల పూర్వ పాఠశాలల వివరాలను పరిశీలించి ఏమైనా అక్రమాలు జరిగాయా తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ హాస్టల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు వారు తెలిపారు. తనిఖీలో వంటగది, స్టోర్, ఆహార పదార్థాలు, కూరగాయల నిల్వ తదితర అంశాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యత లేని బియ్యం, కారం, ఇతర సరుకులతో ఆహారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు సేకరించిన నమూనాల పరీక్షా ఫలితాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. హాస్టల్‌లో తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వంటగది పరిశుభ్రత వంటి అంశాలపై కూడా తనిఖీ జరపాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కోచింగ్, హాస్టల్ పేరుతో సుమారు రూ.8,000 వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై పూర్తి వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వసూలు చేస్తున్న ఫీజులకు రసీదులు ఇస్తున్నారా లేదా అధికారులు తనిఖీ చేయాలని కోరారు. హాస్టల్, కోచింగ్ నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ, శానిటేషన్, ఫుడ్ సేఫ్టీ, భవన వినియోగ అనుమతులను అధికారులు ధృవీకరించాలని కోరారు. అవసరమైన అనుమతులు లేకుండా విద్యార్థులను హాస్టల్‌లో ఉంచుతున్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను అనుచితమైన లేదా ప్రమాదకర పరిస్థితుల్లో ఉంచినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు వ్యాపార వస్తువులు కాదని, వారి ఆరోగ్యం, భద్రతతో చెలగాటం ఆడే హక్కు ఎవరికీ లేదని రాము, దేవన్ ఘాటుగా పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నవోదయ సీట్లు నిజమైన అర్హులైన విద్యార్థులకు దక్కేలా ప్రవేశ వ్యవస్థను పారదర్శకంగా చేయాలని కోరారు. ఫేక్ ఎజలు, బోగస్ హాజరు లేదా తప్పుడు రికార్డులు ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి సర్వీస్ రూల్స్ ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆధారాలు లభిస్తే సంబంధిత దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్, DEO తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ, విద్యాశాఖ, రెవెన్యూ, బాలల హక్కుల సంబంధిత అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. విచారణలో వెలువడే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేద, గ్రామీణ విద్యార్థులకు దక్కాల్సిన నవోదయ అవకాశాలు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్‌పై వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు శివ, దేవాన్ష్, బద్రి, వీరేంద్ర, ఐసా అశోక్ జిల్లా కో కన్వీనర్ తదుపరులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశన కాయలు సక్రమంగా పంపిణీ




**ఎమ్మిగనూరు ఆగస్టు 27 MD యూసుఫ్ (వన్ నేషన్):** జిల్లాలోనీ మండలాల రైతులకు 100% సబ్సిడీతో 3000 కింటాలను విత్తనాల కోసం ప్రభుత్వం వేరుశన కాయలు కేటాయిస్తే రైతులకు సక్రమంగా పంపిణీ చేయకుండా తూతూ మంత్రంగా పంపిణీ చేసి, మిగతా వాటిని బ్లాక్ మార్కెట్లలో విక్రయించారని



ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వ్యవసాయ శాఖ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఏపీ రైతు సంఘం (Aiks) జిల్లా పిలుపు మేరకు గురువారం ఎమ్మిగనూరు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా: ఏపీ రైతు సంఘం (Aiks).

# బడంగ్‌పేట్‌లో నిర్మాణంలో ఉన్న ఇళ్లలో విద్యుత్ వైర్ల చోరీపై ఆరోపణలు





**హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్):** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ ఆర్మోంట్ పార్క్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న ఇళ్లలో విద్యుత్ వైర్లు చోరీకి గురవుతున్నాయని ఇళ్ల నిర్మాణ యాజమానులు ఆరోపిస్తున్నారు. లేఅవుట్‌లో నూతనంగా నిర్మిస్తున్న సుమారు ఆరు ఇళ్లలో అమర్చిన ఎలక్ట్రికల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని వెళ్తున్నారని యాజమానులు చెబుతున్నారు. దీంతో నిర్మాణ పనులకు అంతరాయం కలగడంతో పాటు ఆర్థికంగా నష్టం వాటిల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో నిర్మాణ ప్రాంతాల్లోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా విద్యుత్ వైర్లు చోరీకి గురవుతుండటంతో ఇళ్ల యాజమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ ఘటనలపై మీర్‌పేట్ పోలీసులు దృష్టి సారించి, నిర్మాణ ప్రాంతాల్లో గస్తీ పెంచాలని యాజమానులు కోరుతున్నారు. చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు భద్రత కల్పించడంతో పాటు, వరుస చోరీలపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని యాజమానులు కోరుతున్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వాముల వారిని సతీ సమేతంగా దర్శించుకున్న శ్రీ విట్టా రమేష్



**మంత్రాలయం, ఆగస్టు 27 (వన్‌నేషన్):** ఈ రొజు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాములవారిని సతీ సమేతంగా దర్శించుకున్న బిజెపి రాష్ట్ర బిల్డింగ్ కమిటి చైర్మన్ గౌరవనీయులు శ్రీ విట్టా రమేష్ గారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ గారి సూచనల మేరకు నందవరం మండల దీజీవీ మండల అద్యక్షులు దండు వీరేష్ మరియు ఆదిఆంధ్ర పాఠశాల వీజ చైర్మన్ శివ కలసి శ్రీ విట్టా రమేష్ గారికి ఇబ్బందులు కలగకుండా అన్ని ఎర్పాట్లు చెయ్యడం జరిగింది. శ్రీ రాఘవెంద్ర స్వాముల వారి దర్శనానన్తరం శ్రీ విట్టా రమేష్ గారికి మఠం పీఠాధిపతులవారు శేషవస్త్రం మరియు మంత్రాక్షితులతో దంపతులను ఆశీర్వదించారు.

# మళ్లీ ఎన్డీయేనే!

(1వ పేజీ తరువాయి)

సీట్లు వస్తున్నట్టు కనిపించవచ్చుగానీ.. నిరుద్యోగం, పేపర్ లీకేజీలు వంటి అంశాల కాణంగా జెన్‌జీలో ప్రబలుతున్న ఆగ్రహం, ఆవేశం, అసహనం ప్రభుత్వంపై గణనీయంగానే పడుతున్నట్టు కూడా ఈ సర్వే ద్వారా వెల్లడైంది. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో ఎన్డీయే కూటమికి 352 సీట్లు.. బీజేపీకి 287 సీట్లు వస్తాయని వెల్లడైంది. కానీ, ఉద్యోగాల కొరత, ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి అంశాలు యువతలో కేంద్ర ప్రభుత్వంపై అసంతృప్తిని పెంచడంతో.. ఎన్డీయే కూటమి సీట్ల సంఖ్య జనవరితో పోలిస్తే తగ్గి 326 సీట్లకు, బీజేపీ 261 సీట్లకు పరిమితమయ్యాయి. ఓట్ల శాతం చూస్తే.. ఎన్డీయేకి ఈ ఏడాది జనవరిలో 47శాతం ఓట్లు వస్తాయని వెల్లడవగా..ఈసారి అది కాస్తంత తగ్గి 45.1 శాతానికి చేరుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి వచ్చింది 44శాతం ఓట్లే. ఇండి కూటమికి 182, అందులో కాంగ్రెస్‌కు 80 సీట్లు వస్తాయని ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో తేలగా.. ఈసారి ఇండి కూటమి సీట్ల సంఖ్య ఒకింత పెరిగి 185 సీట్లకు, అందులో కాంగ్రెస్ వాటా 106కు చేరడం విశేషం.



**హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్): ప్రసాదం యాదయ్య కొడుకు ప్రసాదం నారాయణ గారు ఈరోజు స్వర్గస్తులయ్యారు అని వారి తమ్ముడు శ్రీనివాస్ మరియు వినోద్ తెలియజేశారు వారి ఆత్మకు శాంతి కలగాలని మానవ సేవ సమితి సభ్యులందరూ కోరుకుంటున్నాం**

# ఖేలో ఇండియా డైలాగ్

## "ఖేల్ కీ బాత్, పీఎం మోదీ కే సాథ్"



**హైదరాబాద్, ఆగస్టు 27 (వన్‌నేషన్):** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఖేలో ఇండియా డైలాగ్ – – ఖేల్ కీ బాత్, పీఎం మోదీ కే సాథ్" కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు మై భారత్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా Viksit Bharat Young Leaders Dialogue (VBYLD) 2026 జాతీయ స్థాయి ఫైనలిస్ట్ శ్రీ రాకేష్ తన యువ నాయకత్వ ప్రయాణాన్ని, ఎద్దీణ 2026లో తన అనుభవాలను మరియు యువత దేశ నిర్మాణంలో పోషించాల్సిన పాత్రను వివరించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో జరిగిన ప్రత్యక్ష సంభాషణలో 2036 ఒలింపిక్ క్రీడలను భారతదేశంలో నిర్వహించాలనే భారతదేశ ఆకాంక్ష, దేశంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువ క్రీడాకారులను ప్రోత్సహించడం మరియు ప్రపంచ స్థాయి క్రీడా ప్రతిభను తయారు చేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే భారతదేశ లక్ష్యం యువతకు కొత్త అవకాశాలను సృష్టించడంతో పాటు దేశంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి మోదీ గారి సందేశం ద్వారా యువత "ఫిట్ ఇండియా -- ఖేలో ఇండియా" స్ఫూర్తితో క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలను కేవలం పోటీగా కాకుండా వ్యక్తిత్వ వికాసం మరియు దేశ నిర్మాణానికి ఒక శక్తివంతమైన సాధనంగా చూడాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ప్రవీణ్ కుమార్ గారి మార్గదర్శకత్వం మరియు సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి శ్రీ శశాంక్ రావుల, మై భారత్ హైదరాబాద్ కోఆర్డినేటర్ శ్రీ ఎం. శివ పాల్గొని యువతను క్రీడలు, సామాజిక సేవ మరియు దేశ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎల్. శశికళ, డా. ఎం. మల్లేష్ మరియు డా. బాబు రావు తమ సహకారాన్ని అందించారు. అలాగే మై భారత్ వాలంటీర్లు శ్రీ రాకేష్, అభిరామ్ మరియు రిత్విక్ రెడ్డి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కార్యక్రమ నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు.

క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వం, క్రమశిక్షణ, ఐక్యత మరియు దేశభక్తి భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంతో భారతదేశ క్రీడా శక్తిని మరింత బలోపేతం చేయడంలో యువత కీలక భాగస్వాములుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# రాఖీ పండుగ - చెల్లెలే మహాలక్ష్మి - అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

**- ఆడపిల్ల ఉంటేనే రాఖీకి అందం -**

**ఆడపిల్లల విద్య, రక్షణపై ప్రత్యేక కథనం**





**రామన్నపేట ఆగస్టు 27 (వన్ నేషన్):** అన్నా చెల్లెళ్ల అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ ఈ నెలలో ఈరోజు జరుపుకుంటున్నాం. కేవలం దారం కట్టడం మాత్రమే కాదు.ఒక తరం సంస్కృతిని,ఒక కుటుంబ విలువలను కాపాడే గొప్ప పండుగ రాఖీ..రాఖీ చరిత్ర భారత సంస్కృతిలో విశిష్టత: పురాణాల ప్రకారం.ద్రౌపది శ్రీకృష్ణుడికి రాఖీ కట్టగా,ఆ రాఖీకి కట్టుబడి కురుక్షేత్రంలో ద్రౌపదిని కాపాడాడు కృష్ణుడు. చరిత్రలో రాణి కర్ణావతి హుమాయూన్ చక్రవర్తికి రాఖీ పంపి సహాయం కోరిన ఘటన కూడా రాఖీ గొప్పతనాన్ని చాటుతుంది.రాఖీ అంటే రక్షణ.రాఖీ అంటే ప్రేమ.రాఖీ అంటే బాధ్యత.ఈ తరం రాఖీ ఆడపిల్ల ప్రత్యేకత: గతంలో రాఖీ అంటే కేవలం రక్షణ కోరడం.కానీ ఈ తరంలో రాఖీకి కొత్త అర్థం వచ్చింది."అన్న...నన్ను కాపాడు" అని చెల్లి అడగడం లేదు... "అన్న...నా చదువుకి,నా కలలకి అండగా ఉండు" అని చెబుతోంది.ఆడపిల్ల ఈరోజు అన్ని రంగాల్లో ముందుంది.పైలట్‌గా, కలెక్టర్‌గా,డాక్టర్‌గా, జర్నలిస్ట్‌గా,రియల్ ఎస్టేట్ లీడర్‌గా...తన కుటుంబాన్ని,తన ఊరిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.అందుకే ఈ రాఖీ పండుగ సందర్భంగా "ఆడపిల్లను కాపాడుకుందాం – అమ్మను పూజిద్దాం"అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నిజమైన రాఖీ కానుక ఏమిటి?

రాఖీ రోజున రూ.500, చీర పెట్టడం మాత్రమే కానుక కాదు.నిపుణులు చెబుతున్న నిజమైన కానుకలు ఇవే చెల్లెలికి ఆస్తిలో సమాన హక్కు కల్పించడం,చెల్లెలి ఉన్నత చదువుకు అండగా నిలవడం,బాల్య వివాహాలను అరికట్టి, ఆడపిల్లలకు 21ఏళ్ల వరకు చదువు చెప్పించడం, ఆడపిల్లలపై వేధింపులపై అన్నగా, సమాజంలో అండగా నిలబడటం.

రాఖీ ప్రతిజ్ఞ"మా ఇంటి ఆడపిల్లను మహారాణిలా చూసుకుంటాం.మా చెల్లెలి రాఖీకి విలువ ఇచ్చి,ఆమె కలలకు అండగా ఉందాము చిరునవ్వుల కలకల లక్ష్మి.అమ్మను ఆడపిల్లను కాపాడుకుందాం. కె.వి.సుధాకర్ రాజు,రామన్నపేట.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.